నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

సోమవారం 9 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 9, 2023 | NIRMAL | పేజీలు PAGES : 12



చెన్నూర్ : మార్మోగిన జై తెలంగాణ నినాదం



మందమర్రి : కేటీఆర్.. జనంతో మమేకం

- ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో దూసుకెళ్తున్న జననేతలు
- ఒక దఫా నియోజకవర్గాలు చుట్టేసిన డైనమిక్ లీడర్లు
- గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపిన పర్యటనలు
- ఏకపక్షంగా మారిన ముఖచిత్రం.. డైలమాలో ప్రతిపక్షాలు..
- అభ్యర్థులు ఎవరో తెల్చుకోలేని దుస్థితిలో కాంగ్రెస్, బీజేపీలు

- కుక్కల కొట్లాటలా కాంగ్రెస్, బీజేపీలు

కల్వకుంట్ల తారకరామారావు నమస్కారం

చెన్నూర్ : అశేష జనవాహిని



తన్నీరు హరీశ్‌రావు అభివాదం

# జజ్జనకరి జనాలే..

## అమాత్యులు కేటీఆర్, హరీశ్‌రావు సభలకు బ్రహ్మరథం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు దఫాలుగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. మంచిర్యాలలోని మందమర్రి, క్యాతన్‌పల్లి బల్దియాల్లో రూ.800 కోట్లకుపైగా.. నిర్మల్ జిల్లాలో రూ.1100 కోట్లకుపైగా అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

**బంగారు తెలంగాణ ఆశాజ్యోతులు..** భవిష్యత్ తెలంగాణ రథసారథులు.. డైనమిక్ లీడర్లు.. ఐటీ, వైద్యారోగ్యశాఖ అమాత్యులు కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్), తన్నీరు హరీశ్‌రావుల సభలకు జనం బ్రహ్మరథం పడుతున్నారు. తాజాగా కేటీఆర్ మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో పర్యటించగా.. హరీశ్‌రావు మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాలను చుట్టి వచ్చారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తూ జనంతో మేమకమవుతూ జోష్ నింపారు. ఒక దఫా అన్ని నియోజకవర్గాలు చుట్టి రాగా.. గులాబీ శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం కనిపిస్తున్నది. బీఆర్‌ఎస్ హయాంలో తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగుతుండగా.. ప్రతిపక్షాలు ఏం చేయాలో తేల్చుకోలేక మిన్నకుండి పోతున్నాయి. కాంగ్రెస్, బీజేపీలు అభ్యర్థులు ఎవరో తేల్చుకోలేని దుస్థితిలో ఉండగా.. బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకుపోతున్నది. ప్రతిపక్ష పార్టీల్లో ఒక్కో సీటుకు పదుల సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడుతుండగా.. గులాబీ బాస్ సిట్టింగులకే టికెట్ ఇచ్చి హ్యాట్రిక్‌కు పావులు కదుపుతున్నారు. ఇటీవల నిర్వహించిన రోడ్ షోలు, సభలు దిగ్విజయం కాగా.. ప్రతిపక్షాలు సతమతం అవుతున్నాయి.

- మంచిర్యాల, అక్టోబర్ 8(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల్లో రూ.140 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ప్రధానంగా హాజీపూర్ మండలంలోని పడ్తనపల్లిలో రూ.85 కోట్లతో నిర్మించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని, రూ.55 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు.

..మధ్యపేజీలో

## పెన్షన్ మరింత పెంచుతాం

8లో..

- వెంగ్వాపేట్ గ్రామస్తుల చిరకాల కోరిక 'చెక్‌డ్యాం'
- బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పెన్షన్ రూ. 600
- ఇక్కడ వచ్చి పెద్ద పెద్ద మాటలు చెబుతున్నారు
- మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి
- చెక్‌డ్యాం పనులు ప్రారంభం



సోన్ : చెక్‌డ్యాం పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి అల్లోల

## విభజించే పార్టీలను తరిమికొట్టాలి

- బీఆర్‌ఎస్‌ను ఆదరించాలి
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న
- మున్నూరుకాపు సంఘం భవనానికి భూమి పూజ



ఆదిలాబాద్ రూరల్ : శ్మశానవాటికను రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

8లో..